క్లుప్తంగా

అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు

రాజవొమ్మంగి: దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలో ఎక్కడైనా సరే అనుమతులు, లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయించినా, నిల్వ ఉంచినా, తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎస్‌హెచ్‌వో గోపీనరేంద్రప్రసాద్ హెచ్చరించారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని బాణసంచా వ్యాపారులను ఆదేశించారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం



ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావుకు బొకేను అందిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: పాడేరు, అరకు ప్రాంతాల్లో పర్యటకు వచ్చిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి.శంకరరావును బుధవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట ఉన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, ఎస్టీ సెల్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజన క్రీడాకారుడికి ఆర్థికసాయం



దేశాయ్‌కు ఆర్థిక సాయమందిస్తున్న డాక్టర్ గణేష్, తదితరులు

అరకులోయటౌన్: మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలకు చెందిన ఆర్చరీ క్రీడాకారుడు ఎస్.దేశాయ్‌కు స్థానిక డాక్టర్ శ్యామ్ గణేష్ ఆర్థిక సహాయం అందించారు. ప్రిన్స్‌పాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ చేతుల మీదుగా రూ. 8,500 నగదు అందజేశారు. రాజస్థాన్‌లో ఈనెల 20 నుంచి జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో దేశాయ్ పాల్గొనే ఫీజ్ నిమిత్తం ఈ నగదు సహాయం చేసినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. పీడీ ఎస్.అప్పారావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జి నాగబాబు, అల్లూరి జిల్లా ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ జాయింట్ సెక్రటరీ రమేష్‌కుమార్, చట్టు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి శాఖా గ్రంథాలయ వారోత్సవాలు



సునీత

డుంబ్రిగుడ: మండలంలోని ఈనెల 14వ తేదీ నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు మండల గ్రంథాలయాధికారి శెట్టి సునీత చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 ఉదయం 10 గంటలకు పతాకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులు, గ్రామపెద్దలు, పాఠకులు అందరు పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఫుడ్ కమిటీల నియామకానికి వినతి



రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ

రంపచోడవరం: ఏజెన్సీ 11 మండలాల్లో ఫుడ్ విజిలెన్స్ కమిటీ సభ్యులను నియమించాలని ఫెడరేషన్ ఆఫ్ డిస్ట్రిక్ కంజ్యూమర్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ డొక్కులూరి సంగీత కోరారు. ఈ మేరకు బుధవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వినియోగదారుల సంఘాల నుంచి కమిటీ సభ్యులను నియమించాలని కోరారు. పాపారత్నం, నాగమణి, నాగేశ్వరరావు, విజయభాస్కర్‌రెడ్డి, అనురాధ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట



చిలకపనసలో గ్రామస్తుడికి సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



చిన్నయ్యపాలెంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

జి.మాడుగుల: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బొయితిలి సచివాలయం పరిధిలో కిల్లంకోట పంచాయతీ చిలకపనస, కిల్లంకోట, కె.బందవీధి, కప్పులు, కోడిమామిడి, కురిడేలు తదితర గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 245 గడపగడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2024సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎంగా ఆశీర్వదించాలని ఆమె కోరారు. పేదలు, పెత్తందారుల మధ్య ఈ రోజు యుద్ధం జరుగుతుందన్నారు. పేదల అభివృద్ధిని, సంక్షేమాన్ని కోరుకునే పేదల పక్షపాతైనా జగన్‌ని గెలిపించేందుకు అందరూ అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఉద్దేశ్యంతో జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. తాము ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోవటం ప్రజా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపటం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి అద్భుత పాలన సాగలేదన్నారు. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, ఎంపీటీసీలు మత్స్యరాస విజకుమారి, గబ్బాడి సన్యాసిదొర, కూడా చిన్నారావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



శివారు గ్రామానికి గెడ్డదాటి వెళ్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ఎస్.రామకృష్ణ, సర్పంచ్‌లు బూటారి ముత్యాలమ్మ, లసింగి మాలన్న, సీదరి కొండబాబు, పాడేరు ఏఎంసీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, జెసీఎస్ మండల కన్వీనర్ ఎల్.కళ్యాణం, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ నాగూర్‌బాబు, వైస్ సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు ఎ.అప్పారావు, బి.శంకర్‌రావు, బి.వెంకటరావు,మాజీ సర్పంచ్ ఎం .ప్రసాదరాజు, సచివాలయ కన్వీనర్లు భగవాన్‌రాజు, రమణబాబు, సూర్యప్రకాష్ నాయుడు, వి.రమణారావు, శ్రీనివాసనాయుడు, సొంబాబు, బాలన్న వార్డు సభ్యులు, గృహసారథులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించడమే జగనన్న లక్ష్యం

రాజవొమ్మంగి: పేద, బడుగ బలహీనవర్గాల వారి కోసం సుపరిపాలన అందించడమే జగనన్న ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్ (అనంతబాబు) అన్నారు. మండలంలో జడ్డంగి సచివాలయ పరిధిలోని ఉప్పరివీధి, కొత్తవీధి, రేవటిపాలెం, చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా ఆయా గ్రామాల్లో సుమారు 380 గడపలను వారు సందర్శించారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకొన్నారు. ఉప్పరివీధిలో రూ.4లక్షలతో రోడ్డు పనులు త్వరలో చేపడతామన్నారు. తంటికొండ, జడ్డంగి పంచాయతీలలోని లోతట్టు గ్రామాలను కలుపుతు రూ.2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్‌కు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు. జమ్మిచావిడిలో చేతి పంపు బోరు కావాలని కోరగా వెంటనే బోరు వేయించాలని ఎంపీడీఓ యాదగిరీశ్వరరావుకు సూచించారు. అర్హులకు సంక్షేమ ఫలాలు అందకపోతే వాటిని వెంటనే పరిష్కరించాలంటూ సంభందిత అధికారులను సూచించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, ఆగూరి శుభలక్ష్మి, సవిరెల చంద్రుడు, చీడి శివ, కించు వెంకటలక్ష్మి, ఆదిరాజు, కోఆప్షన్ మెంబర్ అడపా కామేష్, నాయకులు శింగిరెడ్డి రవి, తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, సీఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ రఘునాథరావు, స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సీ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామాలు



దేవరపల్లిలో పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రామన్న



సిగ్నపల్లిలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్



చింతలపూడిలో పనులకు శంకుస్థాపన చేసున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని బస్కి పంచాయతీ దేవరపల్లి, బొండగుడ,గిర్లిగుడ గ్రామాల్లో బుధవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ పి.రమేష్ తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవరపల్లిలో రూ.14.70 లక్షలతో సీసీ రోడ్డు, బొండగుడ గ్రామంలో రూ.5లక్షలతో డ్రైనేజీ , గిర్లిగుడలో రూ.10.72 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రామన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చిన ఏజెన్సీలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. అభివృద్ధి పనులపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సర్పంచ్ పాడి రమేష్, నాయకులు జగన్, బాలరాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. బస్కి పంచాయతీ గిర్లిగుడ ఎంపీపీ పాఠశాలను బుధవారం వైస్ ఎంపీపీ రామన్న సందర్శించారు. పాఠశాల భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని సమస్యలను సూచించారు.

వై.రామవరం: మండలంలోని చింతలపూడి గ్రామం నుంచి వలస గ్రామానికి రూ.2 కోట్ల నిధులతో సుమారు 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ కడబాల ఆనందరావు, నేతలు బుధవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు సన్యాసమ్మ, పి.బాలురెడ్డి, ఎం.నూకరాజు, పి.రాజేశ్వరి, నాయకులు త్రిమూర్తులు, కనకరాజు, తమ్మి రెడ్డి, నూకరాజు, నారాయణరావు, అబ్బాయిరెడ్డి, భారతిబాబు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: దామనాపల్లి పంచాయతీ సిగ్నపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కుందేరి రామకృష్ణ ప్రారంభించారు. రోడ్ల సౌకర్యం కోసం ఇచ్చిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ చిలకమ్మ, అరకు ఏఎంసీ వైస్ చైర్మన్ తెల్లన్న,వార్డు సభ్యులు సీతమ్మ,నేతలు భాస్కర్, రాజారావు, సుబ్బారావు, కృష్ణారావు,స్థానికులు పాల్గొన్నారు

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



దేవరమదులో రైతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి వీరేంద్ర



లొద్దిపాకలలో పశువులకు పరీక్ష చేస్తున్న వైద్యులు



డుంబ్రిగుడలో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పరిధిలో ఉన్న గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్యాశిబిరాలు ఏర్పాటు చేయాలలని ఆ శాఖ వైద్యాధికారి కె.రాజశ్రీ అన్నారు.మండల కేంద్రంలో ఉన్న పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సిబ్బందితో ఆమె బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వారానికి ఒక్క రైతు భరోసా కేంద్రాల్లో వైద్యా శిబిరాలు ఏర్పాటు చేసి మూగ జీవులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ప్రభుత్వం అందజేస్తున్న మందులను ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నా రు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. పశుసంవర్ధక వైద్యాధికారి శీనయ, సిబ్బంది అనురాధ, సుబ్బారావు, త్రినాథ్‌రావు, సంజీవ్, అనంత్‌రావు, అప్పారావు, రత్నం, లోకేష్ పాల్గొన్నారు.

కొయ్యూరు: నాబార్డ్ - రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మా తోట కార్యక్రమంలో భాగంగా లొద్దిపాకలలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కొయ్యూరు పశువైద్యులు రజేష్ దీనికి హాజరై చికిత్సలు చేశారు. ఇందులో భాగంగా 300లకు పైగా గొర్రెలు, మేకలకు, 130ఆవులు,50 గేదెలకు,161 కోళ్లను పరిశీలించి చికత్స చేశారు.అనంతరం మందులు అందజేశారు. మాతోట కమిటీ అధ్యక్షులు గుమ్మా రంబాబు, రాంకీ ఫౌండేషన్ ప్రోగ్రం మేనేజర్ పి.హరికృష్ణ, సిబ్బంది, శ్రీను, రామారావు పాల్గొన్నారు

వై.రామవరం: మండలంలోని దేవరమదు గులు గ్రామంలో బుధవారం డాక్టర్ వీరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన పశువిజ్ఞాన సదస్సులో పశువులకు సోకే వివిధ వ్యాధులు, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై పశువైద్యాధికారి యు.వీరేంద్ర అవగాహన కల్పించారు. పశు విజ్ఞాన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులకు వ్యాధి సోకితే రైతులు వెంటనే తమ పరిధిలో సచివాలయంలో సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. సకాలంలో వైద్యసేవలు అందిస్తామన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో వివిధ వ్యాధులు సోకిన 79 పశువులకు వైద్యసేవలు అందించి, మందులు పంపిణీ చేవారు. సర్పంచ్ ముత్యాల నూకరాజు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. అలాగే రైతులు వెటర్నరీ అసిస్టెంటులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'పల్లెకు పోదాం'

ముంచంగిపుట్టు: మండల పరిధిలోని గ్రామ సచివాలయాల పరిధిలో గురువారం నుంచి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లెకు పోదాం కార్యక్రమం ఈ నెల 9వ తేది నుంచి మండలంలో ప్రారంభమవుతుందన్నారు. ఇందులో భాగంగా 9వ తేదిన కించాయిపుట్టు, 10నబంగారుమెట్ట, 14న పెదగూడ, 15న జోలాపుట్టు, 16న దారెల, 17న మాకవరం, 20న బాబుశాల, 21న జర్జుల, 22న లక్ష్మీపురం, 23న బరడ గ్రామ సచివాలయాల్లో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

కొయ్యూరు: పల్లెకు పోదాం కార్యక్రమాన్ని గురువారం నుంచి నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో 10న-ఆడాకుల, 14న-బంఆరంపేట, 15న-బూదరాళ్ల, 16న-చిట్టింపాడు, 17న-కంతారం, 20న-నడింపాలెం, 21న-మంప, 22న-యూ.చీడిపాలెం, 23న ఎం.భీమవరంలో కార్యక్రమం జరుగుతుందని, విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు బాధ్యత వహించాలని సూచించారు.

రేపు కొయ్యూరులో జగనన్నకు చెబుదాం

కొయ్యూరు: మండల కేంద్రం కొయ్యూరులో ఈనెల పదో తేదీన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహిస్తున్నామని ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు ఇవ్వవచ్చని ఆయన కోరారు. సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల ప్రజలు కూడా ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

మారేడుమిల్లి : స్థానిక సచివాలయంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ) తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, వలంటీర్లు తప్పగా హాజరుకావలని కోరారు. అలాగే 10న సున్నంపాడు, 14న తాడేపల్లి, 15న జీఎంవలస, 16న కుట్రవాడ, 17న డీవీకోట, 20న చావడికోట, 21న బోదులూరు సచివాలయల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం

కశింకోట: కశింకోటలోని గవరపేటలో శారదా గణపతి రామాలయంలో బుధవారం రాత్రి ఆదిగౌరీ పరమేశ్వరుల(గౌరమ్మ) విగ్రహాన్ని నెలకొల్పారు. రానున్న కార్తీక మాసం పురస్కరించుకుని నెల రోజులపాటు సంప్రదాయంగా పూజలు నిర్వహించనున్నారు. గౌరమ్మ విగ్రహాన్ని మహిళల కోలాటాలు, డప్పు వాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ సంతబయల నుంచి గ్రామ వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక రామాలయంలో నిలిపారు. కార్తీక మాసం ప్రారంభం నుంచి ముగిసే వరకు మహిళలు రోజూ వేకువజామునే మేల్కొని స్థానిక శారదా నదిలో స్నానాలు ఆచరించి గౌరమ్మను పూజిస్తారు. నెల రోజుల పూజల అనంతరం గౌరమ్మను భారీగా ఊరేగించి నదిలో నిమజ్జనం చేస్తారు. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం ఇక్కడే తొలిసారిగా గౌరమ్మను నెలకొల్పడం వల్ల ఆది గౌరమ్మగా పిలుస్తుంటారు.

తుమ్మపాల: పట్టణంలోని గవరపాలెంలో పొలిమేర వంశస్తుల కులదేవత శ్రీ గంగపరదేశమ్మ ఉత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా వెలుగులతో గ్రామస్తులు వేడుక చేశారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక, ప్రసాదాలను అందించారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య

చింతపల్లిరూరల్: మండలం అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు అందరు కృషి అవసరం అని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం అన్ని పంచాయితీల సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనూషదేవి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పలు చోట్లు పనులు జరుగుతున్నాయన్నారు. ఈ నెలాఖరులోగా మిగిలిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ బాలయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో పలు గ్రామాల్లో రోడ్లు , తాగునీటి బోర్లు, కాలువలు నిర్మాణాలు చేపట్టామన్నారు. పలువురు సర్పంచ్‌లు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు చర్చకు వచ్చాయి. లోతుగడ్డ ,తమ్మంగుల సర్పంచ్‌లు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా కాంట్రాక్టర్లకు పనులు కేటాయిస్తున్నారని, పనుల ప్రారంభంలో కుడా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని చెప్పారు. దీనిపై ఎంపీపీ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తదితర విషయాలనే తప్పనిసరిగా ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సానుకులంగా సమావేశం ముగిసింది. ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లత్స పాత్రుడు, ట్రికార్ డైరెక్టర్ లోవరాజు, వైస్ ఎంపీపీలు వెంగళరావు, శారద, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



చిత్రలేఖనంలో స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం గోపాలకృష్ణ

రాజవొమ్మంగి: ఇటీవల అనకాపల్లి జిల్లా చోడవరం చిత్ర కళానిలయం ద్వారా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ప్రతిభ కనపరచిన స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను హెచ్‌ఎం డి.వి.గోపాలకృష్ణ అభినందించారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబు వివరాలు అందజేశారు. చిత్రలేఖనం పోటీల్లో పాఠశాలలోని 4, 6, 8, 9 తరగతులకు చెందిన హారిక, కామేశ్వరి, సిరివల్లి, హనిప్రియ, వరుణ్‌సందీప్, శివేణి, దేవిశ్రీ, వినీలా, మోక్షశ్రీ బంగారు పతకాలు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. చిత్రలేఖనంలో తర్ఫీదు ఇస్తున్న టీచర్ కొండబాబును సత్కరించారు.

రైతులకు అండగా ప్రభుత్వం



రైతులకు ఎరువులు, యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

గంగవరం : ఉద్యాన తోటలు పంటల సాగు ద్వారా గిరిజన రైతులు మంచి ఆదాయాన్ని సాధించవచ్చని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, మేలు చేసే అనేక కార్యక్రమాలను అమలుచేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి అన్నారు. లక్కొండ గ్రామంలో ఉద్యాన శాఖ పీహెచ్‌వో చిట్టిబాబు ఆధ్వర్యంలో 163 మంది జీడిమామిడి రైతులకు బుధవారం ఉచితంగా మైక్రోన్యూట్రిషన్ ఎరువులు, పలువురికి 90శాతం సబ్సిడీపై స్ప్రేయర్లు, యంత్రపరికరాలను పంపిణీ చేశారు. సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పండా ఆదినారాయణ, ఉద్యానవన సహాయకురాలు స్వర్ణలత గంగవరం, ఆముదాలబంద, పెదగార్లపాడు, చినఅడ్డపల్లి, పెదఅడ్డపల్లి, గౌరగొమ్మి, రాజంపాలెం, లక్కొండ, మర్రిపాలెం, గ్రామాలకు చెందిన జీడిమామిడి రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలోని మాట్లాడుతున్న జెడ్పీటీసీ గంగరాజు, తదితరులు

అనంతగిరి: అల్లూరి జిల్లాలో గల పర్యాటకశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవెజ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అఖిలపక్ష నాయకులు విన్నవించారు. మండలంలోని బొర్రాగుహలు వద్ద బుధవారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవెజ్ కార్మికులు నిర్వహించిన కార్యక్రమంలోని అఖిలపక్షల నాయకులు పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ అరుణ, నవీన్ మాట్లాడుతూ పర్యాటక శాఖలో 15ఏళ్లు పైబడి పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేయ్యలేదని, అలాగే 2010లోని టూరిజం కార్పొరేషన్ ఇచ్చిన హామీలను నేరవెర్చాలని, కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 11 నుంచి కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారని, తెలిపారు. సర్పంచ్ మోస్య, అడ్వకేట్ రాంబాబు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు, జిల్లా అధ్యక్షుడు నరసింహ, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



గంగవరం మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, వెంకటేశ్వరరావు

గంగవరం : యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారి కె.ఆదిరెడ్డి, కౌన్సిల్ పరిశీలకులు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.కృష్ణ తెలిపారు. మండల శాఖ నూతన కార్యవర్గాన్ని వివరించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా చవలం రాంబాబుదొర, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కె.రఘుబాబు దొర , అసోసియేట్ అధ్యక్షుడు కె.బొజ్జి దొర, అసోసియేట్ అధ్యక్షురాలు ఎల్.రుక్మిణి దేవి, కోశాధికారి ఆర్.సత్య కిరణ్ రెడ్డి, ఆడిట్ కమిటీ సీహెచ్.నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు సీహెచ్.వెంకటేశ్వరరావు, సీహెచ్.రాంబాబు దొర, ఎం.ఎస్.సాయిబాబా, ఎం.వెంకన్న దొర,.బి.జగ్గారెడ్డి, కె.లక్ష్మి , మహిళా కమిటీ కన్వీనర్ ఎస్.ఆర్.విజయలక్ష్మి , సీపీఎస్ కమిటీ కన్వీనర్‌గా కె.రాంబాబు, మరో పది మంది కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీపీ పాఠశాలలో జరిగిన యూటీఎఫ్ నూతన కౌన్సిల్‌లో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు కె.సూరిబాబు, రంపచోడవరం అధ్యక్షుడు సీహెచ్.సనాతనబాబు పాల్గొన్నారు.

పకడ్బందీగా చట్టాల అమలుకు వినతి



ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ పరిషత్ నాయకులు

చింతూరు: ఏజన్సీలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ కోరారు. పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం చింతూరులో ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/70, పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఎల్టీఆర్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఎటపాక మండలంలో ఆక్రమణలకు గురైన దేవస్థానం భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. నేతలు రవి, నాగమణి, ఆనంద్, దుర్గారెడ్డి, నవీన్‌బాబు, కన్నారావు, వినోద్, గంగరాజు, రాజమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.